RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 56 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 19 సోమవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## మారోజు వీరన్న దళిత బహుజన రాజ్యాధికారానికి మార్గ నిర్దేశకుడు : మారోజు సోమాచారి



నగరనిజం న్యూస్.,మే ,18: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం దగ్గర జవహర్ నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో ఆ సంఘ అధ్యక్షులు మారోజు సోమాచారి సభా అధ్యక్షతన మే 16 నుంచి 31 వరకు నిర్వహించే వర్ధంతి సభలను ఆదివారం రోజున జవహర్ నగర్ జయశంకర్ విగ్రహం వద్ద ఘనంగా స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిఎస్పీ పార్టీ అధ్యక్షులు బ్రిరు యక స్వామి, మహనీయుల ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి పరశురాము, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుశ్రీ రామదాసు,వెంకటరమణ చారి మేడ్చల్ జిల్లా విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారి, ఐక్య సంఘం మండల అధ్యక్షుడు రమేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ ఈరోజు కుల సంఘాలు దేశంలో విజయవంతం గా ముందుకు నడుస్తున్నాయి అంటే దళిత బహుజనులు అందరూ తమ తమ హక్కుల కోసం పోరాడుతున్నారంటే అది ఆమహానీయుడు మారోజు వీరన్న స్ఫూర్తినె అన్నారు. అతి తొందరలోనే ప్రభుత్వం ట్యాంక్ బండ్ మీద మారోజు వీరన్న విగ్రహం పెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోవిశ్వబ్రాహ్మణజేఏసీసలాదారులుసదానందచారి, విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం దేవాలయ కమిటీ చైర్మన్ దయాకర్ చారి,కార్యదర్శి మారోజు నరసింహ చారి, విశ్వబ్రాహ్మణ సంఘ జేఏసీ ఉపాధ్యక్షులు పుల్లయ్య చారి, ప్రచార కార్యదర్శి గాలయ్య చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసోజుయకాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ ఉపాధ్యక్షులు రామాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు రాళ్ల బండి భైరవ చారి, సీనియర్ నాయకులు రామ్ బ్రహ్మచారి, ఆంజనేయులు చారి, గిరిచారి, శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు సత్యం చారి, తాటికొండ సూర్య చారి, తదితరులు పాల్గొన్నారు.

## -తొండుపల్లిలో నేటి నుండి ఫ్రీ లివర్ హెల్త్ క్యాంప్ - పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్

- సోమవారం నుండి శుక్రవారం వరకు ఐదు రోజుల పాటు కొనసాగనున్న క్యాంప్
- ఏఐజి ఆసుపత్రి తో పాటు ఇన్స్టిట్యూట్ ఆఫ్ లివర్ సైన్సెస్ ఆధ్వర్యంలో కొనసాగనున్న ఉచిత వైద్య శిబిరం





రాజేంద్రనగర్, మే 18(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో సోమవారం (నేటి) నుండి ఐదు రోజుల పాటు ఉచిత లివర్ హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు స్థానిక మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. గచ్చిబౌలి ఏఐజి ఆసుపత్రి తో పాటు ఇన్స్టిట్యూట్ ఆఫ్ లివర్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించబోతున్నట్లు లావణ్య శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. తొండుపల్లి లోని 10,11,12 వార్డుల్లో సోమవారం నుండి శుక్రవారం వరకు ఐదు రోజుల పాటు ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. 10, 11,12 వార్డులకు సంబంధించిన మాజీ కౌన్సిలర్లు పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్, పెదిరిపాటి రాణి యాదయ్య గౌడ్(పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్), కొండా ప్రవీణ్ గౌడ్ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. తొండుపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఉచిత లివర్ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ సూచించారు. 10, 11, 12 వార్డుల పరిధిలోని దాదాపు పదివేల మంది ప్రజానీకానికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల చేత స్కానింగ్, రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, తొండుపల్లి ప్రజానీకం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లావణ్య శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

## ప్రైవేటు విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలి

- భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి:.



జవహర్ నగర్ మే 18 ( నగర నిజం. న్యూస్): ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించాలని, బీసీ విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని, పేద అనాథ విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహనీయుల విగ్రహాల వద్ద అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వందనం సమర్పించారు. అనంతరం ప్రైవేటు విద్యా వైద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ల అమలుకై పోస్టర్ను ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షుడు మహంకాళి భిక్ష మాట్లాడుతూ కార్మిక చట్టం ప్రకారం కనీస వేతనాలను కార్మికులకు వారి సౌకర్యాలైన ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ డబల్ ఓటి, సౌకర్యాలు కల్పించాలని కార్మికుల పనిగంటలు ఎనిమిది గంటలకంటే ఎక్కువ ఉండకూడదని కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారి వేతనాలను కార్మిక బోర్డు సూచించిన విధంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. పత్రికారంగంలో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఇండ్లు వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ ఆశయ సాధన కోసం కుల మత రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర కన్వీనర్ గడ్డం శ్రీనివాస్, జవహర్ నగర్ మాదిగ సంక్షేమ కమిటీ అధ్యక్షులు బైరపాక జేసుదాస్ చక్రవర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కొయ్యాడ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం జిల్లా కన్వీనర్ విజయ శంకర్ గాదే రమేష్, ప్రభాకర్, రమేష్, శ్రీనివాస్, నాగరాజు, ప్రసాద్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ' పూలబాట శతకం ' ఆవిష్కరణ

- ఏదుల్లా బాలరాజ్ ను అభినందించిన పలువురు నేతలు




ఇబ్రహీంపట్నం, మే 18 ( నగరనిజం ) : పూలబాట శతకం పుస్తకాన్ని హైదరాబాద్ నగరంలోని రవీంద్ర భారతిలో ప్రజాకవి గోరటి వెంకన్న, తెలుగు సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నమోజు బాలచారీలు కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఇబ్రహీంపట్నం మండలం నాగన్పల్లి గ్రామానికి చెందిన ఏదుల్ల బాలరాజు రచించిన 'పూలబాట శతకం' పుస్తకాన్ని, అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా రచయిత బాలరాజు చిన్ననాటి గురువు అభినవ దాశరథి బిరుదాంకితులు దోరవేటి చెన్నయ్య ఆధ్వర్యంలో జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రైవేటు ఉపాధ్యాయుడిగా పని చేస్తూ శతకాలు రాసి, ప్రచురిస్తున్న రచయిత ఏదుల్ల బాలరాజ్ ను పలువురు అభినందించారు. మల్కాపురం మాజీ ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, ప్రభుత్వ ఉపాధ్యాయులు ధన్రాజ్ తోటి ఉపాధ్యాయ మిత్రులు ఆయనను ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించాలని పలువురు బాలరాజ్ ను ఆకాంక్షించారు.

## 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థుల




మే 18, (నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ దేవరకద్రలోని అనుషకాన్వెంట్ పాఠశాలలో 2002-03 లో ఏడో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పట్టణంలో ని ఎస్బిఐ బ్యాంక్ సమీపంలోని మోహన్ రేసిడెన్సీలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 22 సంవత్సరాల తర్వాత స్నేహితులందరూ ఒకచోట కలుసుకొని ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు. నాడు గురువులు నేర్పిన చదువు క్రమశిక్షణ వలన ఈ రోజు ఉన్నత స్థాయిలో ఉన్నామని అన్నారు. అనంతరం తమకు విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్



మే 18, (నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్. ఈ సందర్భంగా గౌని పద్మ రామాంజనేయులు గార్ల కుమారుడు గౌని వేణు మరియు కురువ బీరప్ప కుమార్తె పుష్పలత వివాహం శ్రీనివాస గార్డెన్ నందు జరిగిన వివాహానికి మరియు చిన్న రాజమూర్ గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు కోమటి నర్సింలు మనుమరాలు వివాహానికి మరియు దేవరకద్ర గ్రామ వాస్తవ్యులు హరిజన్ గోపి శ్రీనివాసులు కుమార్తె స్వప్న గార్ల వివాహానికి మరియు చిన్న రాజమూర్ ఆంజనేయస్వామి గర్భాలయ పూజారి హన్మేష్ చారి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్,ఒబిసి మండల అధ్యక్షులు,మండల యువజన అధ్యక్షులు గోవర్ధన్,మాజీ సర్పంచ్ కురువ శేఖర్,సైబ శ్రీనివాస్,అల్లి కురుమయ్య,ఒన్నడి రాజు, రామయ్య,సంజన్న,బలిజ శేఖర్,సంజప్ప,బలిజ రమేష్,రాము,శ్రీనివాస్ సాగర్,తూట్ల వెంకట్,ఎల్లప్ప,బాలు మరియు వివిధ నాయకులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్, వై.ఎం తండా, ఎస్ బి పల్లిలో గ్రామాలలో వైభవంగా 46 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్







షాద్నగర్ ప్రతినిధి మే 18 నగర నిజం : కొత్తూరు మండలం సిద్దాపూర్, వై యం తాండ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ ఆంబాటి ప్రభాకర్, ఆధ్వర్యంలో, గ్రామాలలో తొలి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఘనంగా శంకుస్థాపన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిద్ధాపూర్ గ్రామంలో తొలి దశలో మంజూరైన 23 ఇండ్లు, ఏనుగు మడుగు తండాలో 6 ఇండ్లు, ఎస్ బి పల్లిలో 17 ఇండ్లు తొలిదశలో మంజూరయ్యాయని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఆయా గ్రామాల్లో స్థానిక నాయకులు గ్రామీణ ప్రజలు అభిమానులు కార్యకర్తల కులాల మధ్య ఎమ్మెల్యే శంకర్ మహిళలతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల విష యంలో సొంత స్థలం ఉన్నవారికి మొదట ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా ఇందిరమ్మ లబ్ధిదారుల్లో ఆనందం కనిపిస్తుందని ఎవరి నోటా విన్న "మరువమమ్మ నిన్ను ఇందరమ్మ" అని అంటున్నారని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగాఅసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఆనాడు హామీ ఇచ్చిందనీ ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, నందిగా మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ హేమా దేవేందర్, పెంజర్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవికుమార్ గుప్తా, మైనార్టీ నాయకుడు. కాజా, గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ నెంబర్ లింగారం సురేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, మాజీ సర్పంచులు వెంకటయ్య, సుమిత్ర మల్లారెడ్డి, రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, ఎమ్మె దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మండల యువ ఉపాధ్యక్షుడు ప్రవీణ్, ఎమ్మె మహేందర్, బుడుగు విజయ్ కుమార్, చేగూర్ ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్, గుండాల సాములయ్య, గునుగుర్తి రాజశేఖర్, మంగలి మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్కే విల్లాస్ లో ఎన్నికలు ఏకగ్రీవం సీఎస్కే విల్లాస్ నూతన అధ్యక్షునిగా బంటారం మహేష్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి మే 18 నగర నిజం షాద్నగర్ మున్సిపాలిటీ కేంద్రంలోని శారదా నగర్ కాలనీలో నూతనంగా కమిటీకి ఏర్పాటు నిర్వహించుకొని వాళ్లను ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఇంజమూరి గోపాల్, పోలేపల్లి రమేష్ గౌడ్, బి శ్రీకాంత్ రెడ్డి, మ్యాన అరుణ, కే భాగ్యలక్ష్మి ప్రధాన కార్యదర్శిగా బిఎల్ వి ప్రసన్నకుమార్ సీఎస్కే విల్లాస్ కు సంబంధించి గత ఎలక్షన్లలో మూడు ప్యానెల్ లు పోటీ చేయగా గెలిచిన అభ్యర్థుల పదవీకాలం 18 ఏప్రిల్ 2025 తో పూర్తి కావడంతో తిరిగి ఎలక్షన్లు జరపాల్సిన సమయం ఆసన్నం కావడంతో, అనుకూల, ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, వ్యక్తుల మధ్య వివాదాలు, విభేదాలు రాకుండా ఉండాలనే సదుద్దేశంతో, కాలనీ అభివృద్దే ధ్యేయంగా, రెండు ప్యానల్ లకు సంబంధించిన వ్యక్తులు, మూడో ప్యానెల్ సంబంధించిన కొంతమంది పెద్ద మనుషులు, కొంతమంది కాలనీకి సంబంధించిన వ్యక్తుల విపరీత ధోరణికి విరుద్ధంగా ఎన్నికలను బహిష్కరించి అభ్యర్థుల ఎంపికను ఏకగ్రీవం చేశారు. ఈ సందర్భంగా కాలనీ గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య మరియు సలహాదారుల కమిటీ సభ్యులైన హరి భూషణ్ పటేల్, దాస చంద్రశేఖర్, గంజి మనోహర్, డి. వెంకటయ్య యాదవ్, దిడ్డి గోపాల్ నారాయణ, నాగిళ్ళ కుమార్, నాగిళ్ల ప్రభాకర్, డాక్టర్ శివానంద్, డాక్టర్ చందులాల్ రాథోడ్ లు నూతన కమిటీ తీర్మానం ప్రతిపాదన చేసి నూతన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిలో సీఎస్కే విల్లాస్ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా బంటారం మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఇంజమూరి గోపాల్, పోలేపల్లి రమేష్ గౌడ్, బి శ్రీకాంత్ రెడ్డి, మ్యాన అరుణ, కే భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా బీఎల్వి ప్రసన్నకుమార్, కోశాధికారిగా మ్యాన బాలకృష్ణ, సహాయ కార్యదర్శులుగా పర్వతాపురం బిక్షపతి, ఎక్ బోటే దత్తాత్రేయ, నాగిళ్ల కిషోర్, ప్రశాంత్, రాఘవేందర్ రెడ్డి, డి సునీత, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డాక్టర్ మహేష్, ఇ. నరేందర్, రవి వర్మ, కె నరేందర్, పి లక్ష్మి, విజయలక్ష్మి రామ సుబ్బారావు, సుభాషిని, వినయ్, వేముల సందీప్ గౌడ్, జ్ఞానేశ్వర్, పరంధాములు గౌడ్, మురళీకృష్ణ, సింగారం నరేష్, ఏ రాజు, న్యాయ సలహాదారులుగా మణికొండ విజయ్ కుమార్, ఇంజమూరి నర్సింలు, జమాల్పూర్ హరికిషన్, హరీష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అధైర్య పడొద్దు... అండగా ఉంటాం

- బచ్చిగల్ల శ్రీరాములు దశదిన కర్మకు ఆర్థిక సాయం
- రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి



ఇబ్రహీంపట్నం, మే 18 ( నగరనిజం ) : ఆపదలో ఉన్న కుటుంబాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని తొర్రురూ గ్రామానికి చెందిన బచ్చిగల్లా శ్రీరాములు ఇటీవల మృతి చెందారు. ఆదివారం గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఒదార్చి తమ వంతుగా దశ దినకర్మకు రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... శ్రీరాములు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్నవారు ఎవ్వరూ కూడా అధైర్య పడొద్దని తమ వంతుగా అండగా నిలుస్తామని చెప్పారు. కష్టాల్లో,ఆపదలో ఉన్నవారికి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. గ్రామంలోని పేదలకు ఆపదలో,కష్టాల్లో చేదోడు వాదోడుగా ఉంటానని చెప్పారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తుందన్నారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాలను మానవతావాధులు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీరాములు కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఎవరైనా ఆదుకోవాలని అన్నారు. కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. శ్రీరాములు కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. పేదల కష్టసుఖాల్లో తోడుగా నీడగా అండగా నిలుస్తున్న వంగేటి లక్ష్మారెడ్డిని గ్రామస్థులు, పలువురు అభినందిస్తున్నారు. ఆయన వెంట గ్రామస్థులు, తదితరులున్నారు.

# వనస్థలిపురంలో ఆల్ ఇండియా హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళా





వనస్థలిపురం/ నగర నిజం: వనస్థలిపురం ఓపెన్ కమ్యూనిటీ గ్రౌండ్లో ప్రారంభమైన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ఎగ్జిబిషన్ అండ్ సేల్ సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. దేశ నలుమూలల నుండి వచ్చిన చేనేత కళాకారులు తమ ప్రత్యేక హస్తకళా ఉత్పత్తులను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఈ ఎగ్జిబిషన్లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్పూర్ శారీస్, డిజైనర్ శారీస్, కాంతావ్ వర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్, కలంకారీ, బెంగాల్ కాటన్ శారీస్ వంటి అనేక రకాల చేనేత వస్త్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. అదేవిధంగా లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజులు, లక్నో చికెన్ కార్చిఫ్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్స్, వస్త్రాష్ట జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు, చెక్క బొమ్మలు, హస్తనిర్మిత పర్సులు, వాల్ డెకరేషన్ లాంటి అనేక వినూత్న ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకుడు అక్బర్ అలీ మాట్లాడుతూ.... "దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారుల చేతి కృషితో రూపొందించిన అసలైన హస్తకళల పర్యాయాన్ని ప్రజలు చూడొచ్చని, స్థానికంగా ఉన్న కొనుగోలుదారులకు నేరుగా కళాకారుల నుంచి ఈ ఉత్పత్తులు అందుబాటులోకి రావడం ప్రత్యేకం" అన్నారు. ప్రజలు స్వదేశీ చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ప్రవేశం ఉచితం. ఈ అవకాశాన్ని కాలనీవాసులు, చుట్టుపక్కల ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.





# చేగుర్ గ్రామంలో చిన్నారులకు జూనియర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్,

- మంకాల శ్రీశైలం సొంత ఖర్చుతో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు





షాద్నగర్ ప్రతినిధి మే 18 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం సొంత ఖర్చుతో జూనియర్ సిపిఎల్ సీజన్ - 5 క్రికెట్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, క్రికెట్ టోర్నమెంట్లో ప్రారంభించారు. మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ యువకుల మధ్య స్నేహపూరిత వాతావరణాన్ని నెలకొల్పడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వేసవిలో చిన్నారుల కోసం వారి ప్రతిభ వెలికి తీసేందుకు శ్రమిస్తున్న టోర్నమెంట్ నిర్వాహకుడు మంకాల శ్రీశైలం ను అభినందించారు. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన జట్టుకు రూ.10,000 నగదు బహుమతితో పాటు విన్నర్ కప్‌ను రన్నర్ జట్టుకు రూ.5,000 నగదు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్,ఆవుల శివ, గుండాల సాములయ్య, బుగ్గ శ్రవణ్, వడ్డే శ్రీను, పబ్బె శ్రీశైలం, చిర్ర నరసింహ, గునుగుర్తి రాజశేఖర్, అన్నారం నరసింహ గౌడ్, ఎండి ఖలీద్, పబ్బె రవి, సోలిపేట శ్రీను, కారోబార్ భీమేష్, అరవింద్, మహేష్, సురేష్, శంకర్, వెంకట్ చారి, వంశీ, కార్తీక్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల నాగేశ్వరరావును కలిసిన కొత్తకుర్మ సత్తయ్య



ఇబ్రహీంపట్నం, మే 18 ( నగరనిజం ) : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావును ఆదివారం టెజీకాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. రైతుల సంక్షేమం, రైతుల సమస్యలు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతుల సంక్షేమానికి కృషి చేయాలని మంత్రి కోరారు. మంత్రిని కలిసిన వారిలో టీజీకాబ్ చైర్మన్ మార్నెన్ని రవీందర్ రావు, డైరెక్టర్లు భోజరెడ్డి, రమేష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, టీజీకాబ్ ఎండీ వైకేరావు, తదితరులున్నారు.

# భాస్కర మెడికల్ కళాశాల ఆవరణలో స్వర్గీయ జోగన్నపల్లి భాస్కరరావు 85వ జయంతి వేడుకలు



మొయినాబాద్,మే 18(నగర నిజం): ప్రజలకు సామాజిక సేవలు చేసిన వారిని ప్రజలు ఎల్లప్పుడూ గుర్తు చేస్తూ స్మరించుకుంటారని దండి చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. స్వర్గీయ జోగన్నపల్లి భాస్కరరావు 85వ జయంతి సందర్భంగా ఎన్నికపల్లి సమీపంలోని అమ్డాపూర్ చౌరస్తాలో గల భాస్కర మెడికల్ కళాశాల ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్న జీయర్ స్వామి తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం భాస్కర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ జగన్ పల్లి భాస్కరరావు సమాజ సేవ లు మరిచిపోలేని అని గుర్తు చేశారు దేశం రాష్ట్రం లోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని 1988లోనే ఆయన వరుణ యజ్ఞం వేలాదిమంది విద్యార్థులు ప్రజలతో కలిసి నిర్వహించారని గుర్తు చేశారు. అప్పట్లోనే కేజీ నుండి తీసి వరకు ఒకే ప్రాంగణంలో పిల్లలందరికీ విద్య అందించాలనే సంకల్పంతో యజ్ఞం నిర్వహించారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల పేదలకు వైద్య విద్య తో పాటు వైద్య సేవలు అందించేందుకు భాస్కర మెడికల్ కళాశాలతో పాటు భాస్కర ఆసుపత్రిని ఏర్పాటు చేశారని భాస్కరరావు సతీమణి సుమతీదేవి అన్నారు అందరికీ ఉన్నత విద్య అందించాలని సంకల్పంతో విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతి తెలుగు తమిళ విద్యాంసలు గోపాల కృష్ణమాచార్యులు అహోబిల రామాంజ జీయర్ స్వామి దేవా ఇయర్ సామి సముదాల రంగ రామానుజ చార్య స్వామి నేపాల్ గోపాలకృష్ణ చార్య జేవీ కృష్ణారావు వంశీధర్ రావు డాక్టర్ దీపిక ప్రొఫెసర్ గాయత్రి ఆయా కళాశాలల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు .

# ఘనంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు చిన్న గండు రాజేందర్ జన్మదిన వేడుకలు

- రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి





రాజేంద్రనగర్, మే 18(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీకి చెందిన గులాబీ పార్టీ సీనియర్ నేత, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు చిన్నగండు రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నగండు రాజేందర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గులాబీ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తో పాటు పలువురు ఆ పార్టీ నేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి గ్రామానికి చెందిన గులాబీ పార్టీ సీనియర్ నేత చిన్న గండు రాజేందర్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఈ తరుణంలో చిన్న గండు రాజేందర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్, పార్టీ జిల్లా సీనియర్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, శంషాబాద్ మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు జయమ్మ శ్రీనివాస్, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మంచర్ల మమత శ్రీనివాస్ తో పాటు గులాబీ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు,డీసీసీబీ డైరెక్టర్, మల్కారం సహకార బ్యాంకు చైర్మన్ బూరుకుంట సతీష్, ఆ పార్టీ సీనియర్ నేతలు కే శంకర్ రెడ్డి, కె చక్రధర్ రెడ్డి, ఆర్.కే రమేష్, గుంటి చరణ్ తదితర నేతలు చిన్న గండు రాజేందర్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శాలువా కప్పి అభినందించారు. మరోవైపు సిద్ధాంతి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నేతలు పోతుగంటి జగ్గయ్య, పోతుగంటి సుధాకర్, చిన్న గండు భాస్కర్ తదితర నేతలు సైతం చిన్న గండు రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# యంగంపల్లి మాజీ సర్పంచ్ లంకాల శ్రీనివాస్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన

- తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి : నగర నిజం మే 19 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ సర్పంచ్ లంకాల శ్రీనివాస్ రెడ్డి శనివారం నాడు గుండెపోటుతో హఠాత్తుగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆదివారం నాడు యంగంపల్లి గ్రామానికి వెళ్లి శ్రీనివాస్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం కల్పించిన ఉప్పల వెంకటేష్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ రాజు రెడ్డి ఉప్పల వెంకటేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభ విద్యార్థిని అభినందించి సన్మానించిన

- సీనియర్ ఎన్టీఆర్ డాన్స్ గ్రూప్ అధ్యక్షుడు మెకానిక్ శ్రీనున్న



వనపర్తి జిల్లా: నగర నిజం మే 18 జిల్లా కేంద్రానికి చెందిన సుగురు సుజాత, రాజేందర్ కుమారుడు సందీప్ సాగర్ ఇటీవల పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 550 మార్కులు సాధించి మాస్టర్ మైండ్స్ స్కూల్ టాపర్ గా నిలిచిన. ప్రతిభ విద్యార్థికి ఆదివారం నాడు విషయం తెలుసుకున్న మెకానిక్ శ్రీనున్న వారి నివాసానికి వెళ్లిన సీనియర్ ఎన్టీఆర్ డాన్స్ గ్రూప్ అధ్యక్షుడు మెకానిక్ శ్రీను ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరేవరకు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు ప్రాంతానికి మంచి పేరు తేవాలని మెకానిక్ శ్రీను అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, సామాజిక కార్యకర్త గౌని కాడి యాదయ్య, 22,23 వార్డు నాయకులు , అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వాసవి క్లబ్ ల ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కల్వకుర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కల్మిచర్ల రమేష్ కి ఘన సన్మానం



యాదగిరిగుట్ట : నగర నిజం మే 19 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) యాదగిరిగుట్ట లోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించిన వాసవి క్లబ్ ల ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సేవలలో ఆయా క్లబ్ అధ్యక్షుల అందరికీ ఆహ్వానించి పాత్ర కీలకం. ఈ నేపథ్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న క్లబ్ అధ్యక్షులు అందరికీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వి 108లో కల్వకుర్తి, రాయచూర్, జడ్చర్ల అధ్యక్షులు అర్హత సాధించారు. ఆదివారం నాడు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ పూర్వాధ్యక్షుల కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మానంలో కల్వకుర్తి క్లబ్ నుండి జూలూరు రమేష్ బాబు, కల్మచర్ల రమేష్, కల్మచర్ల గోపాల్, కల్వ హరికృష్ణ, గుగ్గిల శంకర్, దాచేపల్లి మనోహర్, చిదిరి శ్రీనివాస్, బాదం రాఘవేందర్ లను ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అందించిన సేవలకు సత్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.

నగరనిజం

19 సోమవారం,మే,2025

## పానుగల్ మండలంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్ - జిల్లా గ్రంథాలయం చైర్మన్ గోవర్ధన్ సాగర్



వనపర్తి జిల్లా: నగర నిజం మే 19: పానుగల్ మండలంలోని ఆదివారం నాడు వివిధ. గ్రామాలలో వివాహ వేడుకలు ఆహ్వాన మేరకు హాజరైన పానుగల్ కె ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సంధ్య,విజయ్ సాయిరెడ్డి.. అనంతరం తండా లో జరిగిన సంధ్య,సురేష్ నాయక్ కొత్తపేట లో విజయకుమార్,, బ్యాగ్య శ్రీ. ల వివాహ మహోత్సవానికి కొల్లాపూర్ నియోజక వర్గ యువ నాయకులు జూపల్లి. అరుణ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ . మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి. మాజీ ప్రజాప్రతినిధులు కేతేపల్లి రవి. వెంకటేష్ నాయుడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. పుల్లారావు. భాస్కర్ యాదవ్. మాజీ సర్పంచ్ రాముయాదవ్, బ్రహ్మయ్య. నరేందర్ గౌడ్. జగదీశ్వర్ రెడ్డి. వెంటయ్య యాదవ్. హేమాద్రి. బాలరాజు. కిశోర్ నాయక్. నిరంజన్. లక్ష్మణ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు. జూపల్లి యువసేన నాయకులు. కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతారం గ్రామంలో వైభవంగా నూతన బసవన్న విగ్రహ అవిష్కరణ





నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 18 :వికారాబాద్ జిల్లా తాండూర్ మండలంలోని అంతారం గ్రామంలో అతి పురాతనమైన దేవాలయంలోశ్రీ బసవేశ్వర స్వామి దశాబ్దాల కాలాల నుంచి పూజలందుకుంటూ ఎంతోమంది భక్తులకు మొక్కులను కోరిన కోరికలను తన అభయ హస్తములతో తీరుస్తూ నిత్యం పూజలు అందుకుంటున్నాడు. ఈ బసవేశ్వర స్వామి అతి పురాతనమైన దేవాలయం శిథిలావస్థకు చేరినందువల్ల గ్రామస్తులందరూ మందిర పునర్నిర్మాణము చేయుట గావించి విగ్రహ ప్రతిష్ఠ చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో గుళి శివకుమార్,గుళి పరమేశ్వట్,గుళి సతీష్ కుమార్,గుళి జగదీశ్వర్, చంద్రశేఖర్, భద్రయ్య స్వామి, గుళి ఆక్షయ్ కుమార్, శెట్టి సురేష్ బతుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ట్రైనీ కానిస్టేబుల్ ఘరానా మోసం

- నిందితుడు పీటీఓ కానిస్టేబుల్ నిస్సార్ అహ్మద్ ను అరెస్టు చేసిన ఆర్.జి.ఐ.ఏ పోలీసులు
- ప్రభుత్వం పోలీసులకు మంజూరు చేసే ఫాస్టాగ్ స్టిక్కర్లను చోరీ చేసి ప్రైవేట్ క్యాబులకు విక్రయిస్తున్న కంత్రీ
- నిందితుడి అరెస్ట్, మూడు ప్రైవేట్ క్యాబులు సీస్










రాజేంద్రనగర్, మే 18(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో ఓ ట్రైనింగ్ కానిస్టేబుల్ ఘరానా మోసాన్ని పోలీసులు బట్టబయలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు నిందితుడు నిస్సార్ అహ్మద్ ను అరెస్టు చేయడంతో పాటు మూడు ప్రైవేటు క్యాబులను సీజ్ చేశారు. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం పోలీసు కానిస్టేబుల్ ఘరానా మోసానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు నిస్సార్ అహ్మద్ (30) అనే యువకుడు గత కొంతకాలంగా శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్ లో పీటీఓ అండర్ ట్రైనీ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే శిక్షణ కాలంలోనే మనోడు రాటు తేలిపోయాడు. పోలీసు వాహనాల కోసం ప్రభుత్వం మంజూరు చేసే ఫాస్టాగ్ స్టిక్కర్లను చోరీ చేస్తూ వాటిని ప్రైవేట్ క్యాబులకు విక్రయించి సొమ్ము చేసుకోవడం వృత్తిగా ఎంచుకున్నాడు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ నుండి 10 ఫాస్టాగ్ స్టిక్కర్లను చోరీ చేసిన నిందితుడు నిస్సార్ అహ్మద్.... వాటిని ప్రైవేట్ క్యాబులకు విక్రయించాడు. ఇందుకోసం ఒక్కో వాహనానికి ఒక్కో రేటు నిర్ణయించాడు.విమానాశ్రయానికి రాకపోకలు సాగించే ప్రైవేటు క్యాబులకు నెలకు 8000, ఔటర్ రింగ్ రోడ్డు మీద ప్రయాణించే ప్రైవేట్ క్యాబ్ వాహనాలకు 2000 చొప్పున వసూలు చేస్తున్నాడు. అయితే ఫాస్టాగ్ వ్యవహారంపై అనుమానం రావడంతో ఔటర్ రింగ్ రోడ్డు టోల్ గేట్ మేనేజర్ శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇంకేముంది ఔటర్ రింగ్ రోడ్డు సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు.... తీగ లాగితే డొంక కదిలిన చందంగా ట్రైనీ కానిస్టేబుల్ ఫాస్టాగ్ స్టిక్కర్ల అవినీతి బాగోతం వెలుగు చూసింది. ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి మూడు క్యాబులను సీజ్ చేసినట్లు సీఐ బాలరాజు ప్రకటించారు.

## గద్దెగూడెంలో విషాదం పిడుగు పడి యువకుడు మృతి

- ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం రావడంతో చింతచెట్టు కిందికి వెళ్లిన యువకుడు
- చింతచెట్టు మీద పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఉదయ్ కిరణ్



మే 18,మహబూబ్ నగర్ (నగరనిజం ప్రతినిధి)పిడుగు పడి యువకుడు మృతి చెందిన సంఘటన దేవరకద్ర మండలం చోటుచేసుకుంది.పూర్తి వివరాలలోకి వెళ్తే దేవరకద్ర మండల పరిధిలోని గద్దెగూడెం గ్రామంలో ఉదయ్ కిరణ్ తన వ్యవసాయ పొలంలో పని చూసుకుంటూ పశువుల కాపరిగా ఉన్నాడు.సాయంత్రం ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షం రావడంతో ఉదయ్ కిరణ్ దగ్గరిలో ఉన్న చింతచెట్టు కిందికి వెళ్లిన బత్తుల ఉదయ్ కిరణ్ పిడుగు పడి అక్కడ మృతి చెందాడు.మృత్యుడు ఉదయ్ కిరణ్ వయసు 19 సంవత్సరాలు ఇతను ఇంటర్ చదువు పూర్తి చేశారు.మృతుడు తండ్రి బత్తుల కృష్ణయ్య ఆవులకుంట వ్యవసాయ పొలంలో తమ పశువులను మేపెందుకు కుమారుడి ని పంపించారు.కుమారుడు ఇంటికి రాకపోవడం చూసి వెతుక్కుంటూ వెళ్లిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు పిడుగు పడిన చోటుకు వెళ్లి చూడగా కుమారుడు పిడుగుపాటుతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు రోదించారు.

## మీరు చేసిన భూ కబ్జాలు అవినీతిలు అన్ని లెక్కలు తేలుస్తాం వదిలి పెట్టే ప్రసక్తే లేదు

- రాబోయే రోజుల్లో మరిన్ని కబ్జాలు వివరాలు వనపర్తి ప్రజలకు వివరిస్తాం
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి
- భూ కబ్జాలు నిజమేనని ఆధారాలతో సహా వెల్లడించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం మే 19 వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆదివారం నాడు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా,మనోపాడు మండలం,చందూర్ గ్రామంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బినామీల పేర్ల పై పై సర్వే నెంబర్ 57 లోని 2ఎకరాల 19 గుంటలు భూమిని భూ ఖబ్జా నిజమేనని నిర్ధారణ కావడం తో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమణదారులకు నోటీసు లు జారీ చేశారని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల కు ముందు సేవ్ వనపర్తి-చేంజ్ వనపర్తి నినాదం తో ఆత్మగౌరవం కాపాడుకునేందుకు తనకు అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, భూకబ్జాలను నిరూపించడంలో భాగంగా విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ డైరెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల్ జిల్లా కలెక్టర్ సూచనతో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు తాను కబ్జాలకు పాల్పడలేదని ఎన్నికల ముందు నిరూపించాలని సవాల్ విసిరిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు ఎప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలకు దిగిన తాను ఎన్నడూ ఎదుటి వ్యక్తి పై వ్యక్తిగత దూషణలకు దిగలేదని స్పష్టం చేశారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం కు 22 2400 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి చుక్క నీరు అందలేదని విమర్శించారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తయ్యాయని చెప్పుకుంటున్న బి ఆర్ ఎస్ నాయకులు తాను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో మాట్లాడి 2700 కోట్లు విడుదల చేయిస్తాను పూర్తి చేసి చూపాలని సవాల్ విసిరారు. పదహారు నెలల తన పాలనలో వనపర్తి నియోజకవర్గానికి 1000 కోట్ల విలువ గల అభివృద్ధి పనుల లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించానని గుర్తు చేశారు భవిష్యత్తులో వనపర్తి నియోజకవర్గంలో సాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు 12 లక్షల కోట్ల రూపాయలతో చెరువుల పునరుద్ధరణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నివేదికలను సిద్ధం చేస్తున్నామన్నారు. సీజన్లో రికార్డు స్థాయిలో 3 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతులు పండించారన్నార కొనుగోలు కేంద్రాల నిర్వహణ రైతులపై ముసలి కన్నీరు చూపుతున్నారని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వం హయాంలో చేసిన నిర్వాకం వల్లే నేడు మిల్లర్లు 700 కోట్ల రూపాయల బకాయిలు పడ్డారని ఈ పాపం ఎవరిదని ఆయన ప్రశ్నించారువరి ధాన్యం కొనుగోళ్లలో చివరి గింజ వరకు కొంటామని అన్నదాతలు ఎవరు అధైర్య పడగలను ఆయన సూచించారుతాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పి సి సి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు




మేడ్చల్ మే 18 (నగర నిజం)ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లను పెంచాలని ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా జడ్.పి.హెచ్.ఎస్ నూతనకల్ అడ్మిషన్లను ఆహ్వానిస్తూ పాఠశాలలో వచ్చిన ఉత్తమ ఫలితాలను ప్రదర్శిస్తూ పాఠశాల ప్రత్యేకతలను వివరిస్తూ నూతనకల్ గ్రామ కూడలిలో హోర్డింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించే ఉపాధ్యాయులు ఎంఏ, పి హెచ్ డి, బిఈడి వంటి చదువులు చదివిన మరియు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్య బోధించబడును మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ మరియు ప్రభుత్వం తరఫున ఉచిత పుస్తకాలు మరియు దాతల సహాయంతో నోటు బుక్స్ మరియు స్కూల్ యూనిఫామ్ బ్యాగు వంటివి ఉచితంగా ఇవ్వబడును మరియు పుష్టికరమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుంది, సొంత గ్రామంలోని పిల్లలు చదువుకున్నట్లయితే ప్రయాణ సమయము మరియు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చదువుకోగలరు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యా కమిటీ పర్యవేక్షణలో ప్రతి నెల గ్రామ నాయకులు ఆధ్వర్యంలో విద్యా కమిటీ మీటింగ్ నిర్వహించబడును, విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడి లేకుండా మనసుకు అర్థమయ్యే విధంగా తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం లో విద్య బోధించబడును, గతంలో నూతనకల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు మంచి ఉన్నత స్థానాలలో ఉండడం జరిగింది కావున దయచేసి గ్రామస్తులు అందరూ పాఠశాలలో విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి డబ్బును ఆదా చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలని ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి కోరారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే విజయభాస్కర్ రెడ్డి,ఉపాధ్యాయులు పి ప్రభాకర్, రమాదేవి,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## చైతన్య పురిలో తిరంగా ర్యాలీ




శివ ప్రకాష్-బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు.

హైదరాబాద్ / నగరనిజం : పహల్గం ఉగ్రదాడికి ప్రతి దాడి గా భారత ఆర్మీ ఆపరేషన్ సిందూర్ తో ప్రతీకారం తీర్చుకున్న సందర్భంగా బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు శివప్రకాశ్ ఆధ్వర్యంలో చైతన్య పురిలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై దాడి చేసి ఉగ్రమూకలను హతమార్చిన సైనిక చర్య ను ప్రతి భారతీయుడు విజయోత్సవంగా తిరంగా ర్యాలీ నిర్వహించాలని ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు నిచ్చారని అందులో భాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించామని,కాలనీ వాసులు స్థానికులు తిరంగా జెండాలు చేతబూని నినాదాలు చేశారు.

## ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- అందుబాటులో ఉండి::సేవలందించాలి కలెక్టర్
- ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలు వినియోగించుకోవాలిలి
- వార్డులు, గదుల పరిశీలన
- అందిస్తున్న సేవలపై ఆరా
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో నగర నిజం, 18 మే - 2025జిల్లాలోని ప్రజలందరికీ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారుఆదివారం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నీ కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలోని పలు వార్డులు, ప్రసూతి విభాగం, వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు బాలింతలతో మాట్లాడారు. ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టిక పరిశీలించారు. ప్రతి రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారని? గత నెలలో మొత్తం ఎంత మంది వచ్చారు? అని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టలతో తెలంగాణ సచివాలయ నమూనాను కట్టి అద్భుతమైన ప్రతిభను కనబర్చిన బాలగోని అక్షయ్ గౌడ్





మెదక్ బ్యూరో:నగర నిజం : వివరాలు కి వెళ్తే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం కు చెందిన సలాం తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో, జర్నలిస్ట్ బాలగోని నరసింహ గౌడ్ – లక్ష్మి గార్ల కుమారుడు బాలగోని అక్షయ్ గౌడ్ (15) ఘట్కేసర్ మండలం నారపల్లి లోని అంజని స్కూల్ లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తూ తనకు ఉన్న ఖాళీ సమయంలో రోజుకు గంట సమయాన్ని వినియోగించి అట్టలతో వారి ఇంటి నమూనాను, ట్రాక్టర్ నమూనాను, ట్రక్, జీపు ను తయారు చేసి ప్రస్తుతం తెలంగాణ సచివాలయ నమూనాను రిమోట్ సిస్టం తో లైటింగ్ ను అమర్చి అద్భుతంగా నిర్మించి తన ప్రతిభను ప్రదర్శించి అందరి దృష్టిని ఆకర్షించి ప్రశంసలు పొందుతున్నాడు. అటు చదువుల్లోనూ ప్రతీ పరీక్షలోనూ క్లాస్ ఫస్ట్ ర్యాంక్ సాధిస్తూ క్లాస్ లీడర్ గా కొనసాగుతున్నడు అలాగే వివిధ క్రీడలలో కూడా ఎన్నో ప్రైజ్ లను గెలుపొందాడు. నన్ను ప్రోత్సహిస్తున్న మా తల్లిదండ్రులకు, స్కూల్ చైర్మన్ సామల సందీప్ రెడ్డి సార్ గారికి ఉపాధ్యాయులకు అలాగే సచివాలయ నిర్మాణానికి సరిపోయే అట్టలను సమకూర్చిన పబ్బ లావణ్య, పబ్బ మహేష్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

# ఎల్.ఎన్.ఆర్ యువసేన ఆధ్వర్యంలో

- ఉచిత కంటి వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలిలి
- తట్టేపల్లిలో వైద్య శిబిరానికి విశేష స్పందన
- 200మందికి కంటి పరీక్షలు, 50మంది ఆపరేషన్లు నిమిత్తం హైదరాబాద్ కి తరలింపు.



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 18:::ఎల్ ఎన్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను పేదలు సద్వినియో గం చేసుకోవాలని తట్టేపల్లి సీనియర్ నాయకులు ,మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం పెద్దే ముల్ మండలం తట్టేపల్లిలో శంకర కంటి ఆసుపత్రి హైద్రా బాద్ వారి సౌజన్యంతో ఎల్ ఎన్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో తట్టెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి డాక్టర్లు వచ్చిన రోగులకు కంటి వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహిం చడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. కంటి సమస్యతో బాధపడుతున్న ప్రజలు చికిత్సలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరొకవైపు తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృ తంగా కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయని అన్నారు.మొత్తం ఈ శిబిరంలో 200మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 50మందికి కంటి ఆపరేషన్ల కోసం హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి కి తరలించి.. ఆపరే షన్లు చేయించిన అనంతరం తట్టేపల్లికి తీసుకురావడం జరు గుతుందని ఎల్ ఎన్ ఆర్ యువ సేన సభ్యులు స్పష్టం చేశారు. ఈ శిబిరంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ నారాయణ గౌడ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు నర్సింహులు, పిఏసిఎస్ డైరెక్టర్ హన్మంతు, సేవాలాల్ సేన అధ్యక్షుడు గోపాల్ చౌహాన్, యువనాయకులు, ఎల్ ఎన్ ఆర్ యువసేన సభ్యులు ప్రేమ్ జాదవ్ ,విజయ్, విద్యకర్, నరేష్, విష్ణు జాదవ్ , రాము, సురేష్ , సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ తండా శ్రీశ్రీశ్రీ మేరామాయాడి విగ్రహప్రతిష్ట మహోత్సవములో పాల్గొని

- 2 లక్షలు రూపాయల విరాళం అందించిన
- ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులుసుంకిరెడ్డి కృష్ణారెడ్డి



కల్వకుర్తి : నగర నిజం మే 19 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)కల్వకుర్తి మున్సిపాలిటీభగత్ సింగ్ తండాలోనూతనంగా నిర్మించిన దేవాలయంలో మేరామాయాడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరైన సుంకిరెడ్డి కృష్ణారెడ్డి ,అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి,అమ్మవారి ఆశీస్సులతో తాండవాసులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది...ఈ సందర్భంగా.దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..మేరమ్మయాడి దేవాలయానికి రూ. 2,00,000/– (రెండు లక్షలతో) దేవాలయ అభివృద్ధిలో భాగంగా పెయింటింగ్ పనులు పూర్తిచేసేందుకు సహకారం అందించినఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో...గుడి చైర్మన్ రాజునాయక్,కమిటీ సభ్యులు బోడు నాయక్,భీమ్లా నాయక్,బాలు నాయక్, హర్యానాయక్,దేవేందర్, రాజేందర్,మొగలు నాయక్,గౌరీ, నరేందర్,లచ్చు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఘనంగా అంజనీ పుత్రుడి పల్లకి సేవ

- పల్లకి సేవలో పాల్గొని తరించిన శంషాబాద్ వాసులు
- అంజనీ పుత్రుడి వేషధారణతో అలరించిన చిన్నారులు
- శంషాబాద్ లో జై శ్రీరామ్ కమిటీ సారధ్యంలో ఘనంగా 108 వారాల హనుమాన్ చాలీసా పారాయణం







రాజేంద్రనగర్, మే 18(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో అంజనీ పుత్రుడి పల్లకి సేవను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.108 వారాల సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం సందర్భంగా ఈ వేడుకలను నిర్వహించారు.శంషాబాద్ లోని ఓల్డ్ పోలీస్ స్టేషన్ – గొల్లపల్లి రోడ్డులో గల పురాతన హనుమాన్ దేవాలయం వద్ద జై శ్రీరామ్ కమిటీ నేత శ్రీరామ్ సిద్దు ముదిరాజ్ సారధ్యంలో 108 వారాల సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా శంషాబాద్ వాసులు ప్రతి శనివారం శ్రీ హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం కార్యక్రమంలో పాల్గొంటున్నారు. 108 వారాల హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం వేడుకను పురస్కరించుకొని గత రాత్రి శంషాబాద్ లో శ్రీ ఆంజనేయ స్వామి పల్లకి సేవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు భక్తులు స్వామి వారి పల్లకి సేవలో తరించారు. ఆంజనేయస్వామి పల్లకి సేవ కార్యక్రమం నేపథ్యంలో శంషాబాద్ లో జై శ్రీరామ్ నినాదాలు మిన్నంటాయి. దీంతో శంషాబాద్ లో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసింది.

**• అంజనీ పుత్రుడి వేషధారణతో అలరించిన చిన్నారులు**

108 వారాల హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం కార్యక్రమాన్ని పురస్కరించుకొని శంషాబాద్ లో నిర్వహించిన శ్రీ ఆంజనేయ స్వామి పల్లకి సేవ కార్యక్రమంలో పలువురు చిన్నారులు స్వామి వారి వేషధారణలతో అలరించారు.ఆంజనేయస్వామి వేషధారణతో చిన్నారులు ఆహుతులను కట్టిపడేశారు. అంజనీపుత్రుడి వేషధారణలతో అలరించిన చిన్నారులను పలువురు అభినందించారు.

# ఎస్ బి పల్లి గ్రామానికి చెందిన నందు- ఎంసెట్‌లో 446వ ర్యాంకు సాధించిన సన్మానించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,



షాద్నగర్ ప్రతినిధి మే 18 నగర నిజం కొత్తూరు మండలం ఎస్ బీ పల్లికి చెందిన దండు వెంకటమ్మ, రమేష్ కుమారుడు దండు నందు ఇంటర్మీడియట్ పరీక్షల్లో 956 మార్కులు సాధించడంతోపాటు ఎంసెట్‌లో 446వ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. ఈ అద్భుతమైన ప్రతిభ కనబరిచిన సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా అభినంధించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబం నుంచి వచ్చి కూడా నందు ఇంతటి ప్రతిభ కనబరచడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులందరూ నందును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో నందు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా నందు తల్లిదండ్రులు తమ కుమారుడి విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తమ కుమారుడిని అభినందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య సింగం హనుమంతు అంబటి శేఖర్ మన్నే దేవేందర్ లక్ష్మారెడ్డి , నందు, పాల్గొన్నారు.

# బహుజన యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాచమల్ల జయసింహ

- తొండుపల్లిలో ఏకగ్రీవంగా కమిటీ ఎన్నిక
- బహుజనులను ఏకం చేయడమే లక్ష్యమన్న జయసింహ






రాజేంద్రనగర్, మే 18(నగరనిజం ప్రతినిధి):బహుజన యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాచమల్ల జయసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో నిర్వహించిన సమావేశం లో జయసింహను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. తొండుపల్లి 10వ వార్డులో సమావేశమైన బహుజన యూత్ అసోసియేషన్ నాయకులు ఈ మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాచమల్ల జయసింహ, ప్రధాన కార్యదర్శిగాతుప్పర సునీల్, ఉపాధ్యక్షుడిగా మంద శివ, కోశాధికారిగా బూర్గుల కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కమిటీ సలహా దారుల తో పాటు ఇతర కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**• బహుజనులను ఏకం చేయడమే లక్ష్యం - రాచమల్ల జయసింహ**

తనను బహుజన యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకుగాను రాచమల్ల జయసింహ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలతో బహుజనులందరినీ ఏకం చేయడమే తన లక్ష్యమని ఆయన ప్రకటించారు. దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల సమస్యలపై నిరంతర పోరాట కొనసాగిస్తానని, వారి సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని రాచమల్ల జయసింహ హామీ ఇచ్చారు. బహుజనుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఈ ప్రయత్నంలో అందరూ తనతో కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాచమల్ల జయసింహ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాచమల్ల జయసింహ తో పాటు నూతన కార్యవర్గాన్ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాచమల్ల రాజు,శ్రీనివాస్ ,నర్సింహ,శేఖర్,రవీందర్,మదన్,నితిన్,రుతిక్,మిట్టు, బూర్గుల నర్సింగ్ రావు, అశోక్,కృష్ణ , తుప్పర అశోక్, సునీల్ , శేఖర్,సునీల్,కిషోర్,పవన్, మహేష్,సాయి కిరణ్ , మంద శివ సుధాకర్,మధు, ప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రయాణంలో గాయలెన్నో..

- రోడ్లు ఇలా ప్రయాణాలు ఎలా..
- బిఆర్ఎస్ పార్టీ యూత్ గ్రామ కమిటీ అధ్యక్షులు పాల నర్సింలు..
- యామలోకాన్ని తలపిస్తున్న రోడ్లు..
- పండుగ అనిల్ కుమార్..



చౌడాపూర్ మండల ప్రతినిధి మే 18(నగర నిజం):రోడ్లు ఇలా ఉంటే ప్రయాణాలు చేసేది ఎలా అని విఠలాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యూవజన విభాగం అధ్యక్షులు పాల నర్సింలు,వాహన చోదకులు ప్రశ్నిస్తున్నారు. మండల పరిధి నుండి విఠలాపూర్,గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా శిథిలమయ్యాయి.శిథిలమైన గతుకుల రోడ్లపై ప్రయాణాలు చేయడం వాహన చోదకులకు గగనంగా మారింది. సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్లు ఆలనా పాలనా లేక పోవడంతో శిథిలావస్థకు చేరుకుని వాహనాల ప్రయాణాలకు ఏ మాత్రం పనికిరాకుండా పోయాయి.గత ప్రభుత్వ హయాంలో నూతన రోడ్ల నిర్మాణానికి ఇచ్చిన ప్రాధాన్యత పాత రోడ్ల మరమ్మతులకు ఇవ్వకపోవడంతో అవి పూర్తిగా శిథిలమయ్యాయి.ఆ రోడ్లపై ప్రయాణాలు చేయడానికి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు.రోడ్డు ప్రయాణలలో ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడు..వారం రోజుల క్రింద రోడ్డు ప్రమాదం జరిగి ప్రయాణికుడికి తీవ్రంగా గాయలైనాయి.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎవ్వరు చూడకుంటే ప్రయాణికుడు అక్కడే ప్రాణాలు విడిచే పరిస్థితి నెలకొంది.

**• యామలోకాన్ని తలపిస్తున్న రోడ్లు..పండుగ అనిల్ కుమార్..**

రోడ్లు ఇలా ఉంటే ప్రయాణాలు చేసేది ఎలా అని బిఆర్ఎస్ పార్టీ యూవజన విభాగం ఉపాధ్యక్షులు పండుగ అనిల్ కుమార్,వాహన చోదకులు ప్రశ్నిస్తున్నారు.మండలంలో గ్రామీణ రోడ్లు పూర్తిగా శిథిలమయ్యాయి. శిథిలమైన గతుకుల రోడ్లపై ప్రయాణాలు చేయడం వాహన చోదకులకు గగనంగా మారింది.సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్లు ఆలనా పాలనా లేక పోవడంతో శిథిలావస్థకు చేరుకుని వాహనాల ప్రయాణాలకు ఏ మాత్రం పనికిరాకుండా పోయాయి.గత ప్రభుత్వ హయాంలో నూతన రోడ్ల నిర్మాణానికి ఇచ్చిన ప్రాధాన్యత పాత రోడ్ల మరమ్మతులకు ఇవ్వకపోవడంతో అవి పూర్తిగా శిథిలమయ్యాయి.ఆ రోడ్ల పై ప్రయాణాలు చేయడానికి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు.



పాల నర్సిములు



పాల నర్సిములుపండగ అనిల్ కుమార్

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నాగోల్ బండ్లగూడలో జ్యోతి లైవ్ ఫిష్ సెంటర్‌లో అన్ని రకముల లైవ్ అండ్ సీ ఫిష్ లభ్యం






నాగోల్ / నగరనిజం: నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ చౌరస్తా సమీపంలో విజయ్ గార్డెన్స్ కమాన్ ఎదురుగా ప్రొప్రైటర్ నాగార్జున నేతృత్వంలో ఏర్పాటు చేసిన జ్యోతి ఫిష్ లైవ్ సెంటర్ లో అన్ని రకముల లైవ్ అండ్ సీ ఫిష్ విక్రయిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ నాగార్జున మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాలైన సీ ఫుడ్స్, లభిస్తాయని లైవ్ ఫిష్ ఎంతో క్వాలిటీతో అమ్మబడతాయని అన్నారు. ముఖ్యంగా మావద్ద బొచ్చ, రవ్వ, కొర్రమీనా, రూప్ చంద్, జల్లా, బాంగ్ర, మెత్తలు, వంజుర్, టూన ఫీష్, వైట్ పంప్లేట్, అపోలో ఫిష్, ప్రాన్స్, టైగర్ ప్రాన్స్, పీతలు, అందుబాటు ధరల్లో విక్రయిస్తున్నామని అన్నారు. గత 12 ఏళ్లుగా ఈ లైవ్ ఫిష్ సీ ఫుడ్స్ విక్రయిస్తున్నామని, వాటిని ఆంధ్ర నుండి దిగుమతి చేసుకుంటామని తెలిపారు. కావున ఈ పరిసర ప్రాంత ప్రజలు మా లైవ్ ఫిష్, సి ఫుడ్స్ రుచి చూడాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9381661894 నెంబర్‌కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# తట్టిఅన్నారంలోని ఎస్.ఆనంద్ చికెన్ అండ్ మటన్ హొూల్సేల్ అండ్ రిటైల్ లో ఫ్రెష్ చికెన్ అండ్ మటన్ లభ్యం






తట్టి అన్నారం / నగరనిజం: తట్టి అన్నారం అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్కే నగర్ వెళ్లే దారిలో ఓల్డ్ వైన్స్ దగ్గర ప్రొపరైటర్ ఆనంద్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఎస్ ఆనంద్ చికెన్ అండ్ మటన్ హొూల్సేల్ అండ్ రిటైల్ లో చికెన్, మటన్ ఎంతో ఫ్రెష్ గా క్వాలిటీ గా లభిస్తుంది. సందర్భంగా ప్రొపరైటర్ ఆనంద్ మాట్లాడుతూ మా వద్ద చికెన్ అండ్ మటన్ ఎంతో క్వాలిటీగా లభిస్తుందని అన్నారు. ప్రత్యేకంగా మావద్ద మటన్ దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుండి తీసుకొచ్చిన మేకలను అక్కడే లైవ్ గా కోసి ఫ్రెష్ గా వికరిస్తున్నామని తెలిపారు. ధర కూడా ఎంతో హొూల్సేల్ లో ఉంటుందని అన్నారు. అట్లాగే క్యాటరింగ్ ఆర్డర్లు కూడా ఇస్తామని అన్నారు. మేకలను దిగుమతి చేసుకున్న తర్వాత వాటికి సహజసిద్ధమైన మేత వేస్తామని అన్నారు. అందరికీ ఒక ఐదారు కిలోమీటర్ల పరధి వరకు ఉచిత హొూమ్ డెలివరీ కూడా చేస్తామని అన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలందరూ ఒకసారి ఇక్కడికి విచ్చేసి మా వద్ద నుండి మటన్ చికెన్ తీసుకెళ్లండని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కొరకు 9290161431, 9542491796 నంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

# సహభావన టౌన్షిప్ సి బ్లాక్-2025 ఎన్నికల్లో యూనిటీ ప్యానెల్ ఘన విజయం



నాగోల్ / నగరనిజం: నాగోల్ పరిధిలోని బండ్లగూడ ఆనంద్‌నగర్‌లో ఉన్న సహభావన టౌన్షిప్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సి బ్లాక్ 2025 ఎన్నికల్లో యూనిటీ ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో యూనిటీ ప్యానెల్‌కు చెందిన అభ్యర్థులు, సమీప ప్రత్యర్థులైన డెమొక్రటిక్ ప్యానెల్ అభ్యర్థులపై ఆధిక్య మెజారిటీతో విజయం సాధించడం గమనార్హం.ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే అపార్ట్మెంట్ వాసులు ఘనంగా సెలబ్రేట్ చేశారు. విజయం సాధించిన అభ్యర్థులు అపార్ట్మెంట్ ఆవరణలో ర్యాలీ నిర్వహించి తమ అభినందనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సిహెచ్.శ్రీనివాసరావు, ప్యానల్ సభ్యులు మాట్లాడుతూ ... "మా ప్యానెల్‌కి మద్దతుగా నిలిచి గెలిపించిన ప్రతి ఓటరుకూ హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రజలు పెట్టిన నమ్మకాన్ని న్యాయంగా నిలబెట్టుకుంటాం. అపార్ట్మెంట్‌లోని ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరిస్తాం. ఓనర్స్ మరియు రెంటర్ల కలసికట్టుతో శుభ్రమైన, సురక్షితమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తాం" అని పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించిన ఈసీ సభ్యులకు కూడా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ పనితీరుతో అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, అందరి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.



